మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు 8

# మహబూబ్‌నగర్‌లో ఐఐఐటి ఏర్పాటు చేయాలి

## - పార్లమెంట్ (లోకసభ) జీరో అవర్ లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ డీకే అరుణ




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్‌లో ట్రిబుల్‌ఐటీ ఏర్పాటు చేయాలని, ఫలితంగా విద్య అవకాశాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. గురువారం లోకసభలో పాలమూరుకు ట్రిబుల్ ఐటీ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహా బూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని రకాల పరిశ్రమలు ఉన్నాయని వాటిల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు వందల మంది పనిచేస్తున్నారని తెలిపారు. ట్రిబుల్ ఐటి వల్ల మా మహబూబ్ నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు, ఉన్నతమైన స్థానాలు చేరేందుకు ఐఐఐటీలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. సామాజికి సృహతోపాటు, పోటీ ప్రపంచంతో ముందుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

# విద్యార్థుల ప్రతిభాపాటవాలు అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జిల్లా విద్యా కదంబంలో జిల్లాలోని 33 కాంప్లెక్స్‌లను ఎంపిక కాబడిన పాఠశాలలు యంగ్ ఆరేటర్స్ కబ్ల్, ఆంగ్ల పఠనం, గణిత సామర్థ్యాల ప్రదర్శన కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ వివిధ పాఠశాలలను ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ముదుమాల విద్యార్థులు తయారు చేసిన సోలార్ సిస్టమ్ 3డి మోడల్‌ను, యంగ్ ఆరేటర్స్ క్లబ్ లో ప్రదర్శనను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థుల జానపద నృత్యాన్ని తిలకించి, విద్యార్థులతో మాట్లాడి వారిని మెచ్చుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజు, ఏయంఓ విద్యాసాగర్ సెక్టోరియల్ అధికారులు రాజేంద్ర కుమార్ శ్రీనివాస్ నాగార్జునరెడ్డి భానుప్రకాశ్ యంఈఓలు కాంప్లెక్స్ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అలోకిత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## 34వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

# ఇంకా లభించని 6 మంది ఆచూకీ

- టన్నెల్‌లోకి మరోసారి కడావర్ డాగ్స్
- కన్వేయర్ బెల్ట్ తో మట్టి రాళ్ళ తొలగింపు పనులు ముమ్మురం
- ఎస్ఎల్ బిసి ప్రత్యేక అధికారి ఐఏఎస్ శివశంకర్ లోతేటి





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్ఎల్ బిసి టన్నెల్ ప్రమాదం జరిగిన ప్రదేశంలో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి ఐఏఎస్‌ని నియమించగా సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సలహాలు, సూచనలు, అందజేశారు ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు 34 రోజులుగా నిరంతరం సహాయక చర్యలో పాల్గొంటున్నట్లు, ప్రతిరోజు మూడు షిఫ్టులలో 600 మంది సిబ్బంది పాల్గొంటు సహాయక చర్యలు చేపడుతున్నట్లు, సహాయక బృందాల మధ్య పూర్తిస్థాయి సమన్వయంతో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు టన్నెల్ ప్రమాదం జరిగిన రోజు నుంచి నిరంతరా యంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, సహాయక చర్యల్లో భాగంగా సొరంగంలో ఉన్నటువంటి మట్టిని టీబీఎం భాగాలను ఊట నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు, రెట్టింపు సహాయక బృందాల చే సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యల ద్వారా వెలువడిన వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని

మిగతా 2లో

# సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



**గద్వాల మేజర్‌న్యూస్:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిగతా 2లో

## ఇంకా లభించని 6 మంది ఆచూకీ

(మొదటిపేజీ తరువాయి)

అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. సహాయక చర్యలలో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి కావలసిన ఆహారం, వసతి, ఆరోగ్యం తదితర సదుపాయాలను కల్పిస్తూ,వాటిపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు తెలిపారు ప్రమాదం ప్రదేశం సమీపంలో టన్నెల్లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన కడవర్ డాగ్స్ ను గురువారం ఉదయం 11 గంటలకు ఎస్ ఎల్ బి సి సొరంగంలోనికి పంపినట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్ డి ఆర్ ఎఫ్, అధికారి అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్. చంద్ర, హైడ్రా అధికారులు జేపీ కంపెనీ ప్రతినిధులు ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, కడవర్ డాగ్ ప్రతినిధి బృందం, తదితరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ పిడి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రిషి స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గురువారం రిషి స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా దీక్షిత, డిఈఓ గా నిత్యశ్రీ, ఎంఈఓ కల్పన, ప్రిన్సిపాల్ గా శ్రీ గణేష్, పీఈటీ గా గణేష్ సుమారుగా 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఎం సజీ, ఉపాధ్యాయులు రాకేష్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, శ్రీలక్ష్మి, ఆశ, లావణ్య, జ్ఞానవినోదా, కురుమూర్తి, నరేందర్, నాగరాజ్ బాలరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి మాన్యువల్ స్కావెంజింగ్ కమిటీ సమావేశం




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మాన్యువల్ స్కావెంజర్స్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తూ పారదర్శకంగా, గోప్యతకు తావు లేకుండా సర్వే నిర్వహించి రిపోర్టు తయారు చేయాలని, ప్రజలకు అవగహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాన్యువల్ స్కావెంజింగ్ పై సర్వే చేయుటకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం " నమస్తే స్కిమ్ " / " నమస్తే పోర్టల్" ద్వారా దేశం మొత్తం మాన్యువల్ స్కావెంజింగ్ ఇంకా ఎక్కడైన జరుగుతుందా అని తెలుసుకొనుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి లో సర్వే కమిటి లను ఏర్పాటు కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మెంబర్ సెక్రటరీ గా,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ కమిషనర్ లు,జిల్లా పంచాయతీ అధికారి,రైల్వే స్టేషన్ మాస్టర్ సభ్యులు గా సి ఐ టి యు స్టేట్ లీడర్ కమ్యూనిటీ ప్రతినిధి గా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యువల్ స్కావెంజింగ్ ఉందా తెలుసుకొనుటకు పంచాయతీ అధికారి,మున్సిపల్ కమిషనర్ లు సర్వే నిర్వహించి నమస్తే స్కిమ్,నమస్తే పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సర్వే చేయుట కొరకు ఎన్యూమరేటర్స్ (%జుఅబఎవతీఖశీతీం%) ను ఎంచుకొని వారికి సర్వే పైన అలాగే %మీ-ాయా% పై శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఈ సర్వేని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, మెంబర్ సెక్రటరీ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్,సభ్యులు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, %జ×ుఖ% నాయకులు వెంకటేశ్ మున్సిపల్ కమిషనర్ లు (మహబూబ్ నగర్, భూత్పూర్, జడ్చర్ల మరియు దేవరకద్ర )లు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** .పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీద్ సదర్ సాబ్ షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఖురాన్ కంటాస్తం చేసిన ఆఫీస్ సబ్ కు మరియు మోజం సాబ్ లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ క్రిష్టన్న, తుమ్మల శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్, షబ్బీర్ అలీ, రెహమాన్, ఆఫీస్ సబ్ ఆరిఫ్, మోజం షాబ్ ఇంతియాజ్ ,బాబు జానీ, గౌస్ చాంద్ బాషా ఎండి రఫీ కరీం, నీలి ఆంజనేయులు, వెంకటన్న, నరసింహ, పుట్టపల్లి నాయకులు నరేందర్ గౌడ్ అధ్యక్షులు, కురుమూర్తి, రాములు, తిరుమలాపూర్ ముస్లిం సోదరులు మైనుద్దీన్, వాజిద్ అలీ, ముజీబ్, అవుకుంట ముస్లిం సోదరులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టొద్దు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్ర చారం ఇతరుల మనోభావా లు దెబ్బతీసే విధమైన పోస్టు లు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతం హెచ్చరిం చారు. ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే విగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్,ఎక్స్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టు లు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మి న్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసు లు నమోదు చేయబడు తాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్ల పైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండా లని ఆదేశాలు ఇవ్వడం జరి గింది కావున ఈ తరహా నేర లకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసు లు నమోదు చేయాలని పోలీ సులకు సూచించారు. పోలీ సులు నిరంతరం 24/7 పరిశీ లిస్తుంటారని తెలిపారు. సోష ల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీసూచించారు.

## డాక్టరేట్" అవార్డు పొందిన మాజీ ఎంపిటిసి. వెంకట్రాములు సన్మానించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** గత కొంత కాలంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ముందుండి గత 10 సంవత్సరాలుగా రాజకీయాల్లో గాని సమాజసేవలో గాని ఎంతోమందికి నిస్వార్ధంగా మానవత్వ హృదయంతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివెందుకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ, యువతకు క్రీడలలో రాణించడానికి తనవంతుగా ఆర్థిక సాయం చేస్తూ, ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో ముందుండి సేవలందిస్తున్నటువంటి వ్యక్తిని గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ.వారు "తమిళనాడు" రాష్ట్రంలోని .ఊటీ" సిటీలో గల "హెచ్,ఎ,డి,పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్" హాల్లో డాక్టర్.ఉస్కిల్ల వెంకట్రాములు.గారికి గౌరవ .డాక్టరేట్ .ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జెట్టి నర్సింహారెడ్డి దేవరకద్ర మాజీ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ .ఈశ్వర వీరప్పయ్య తాత టెంపుల్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి .మాజీ మార్కెట్ చైర్మన్ దోబ్బలి ఆంజనేయులు సీసీ కుంట మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి .దేవరకద్ర యూత్ ప్రెసిడెంట్లు యుగంధర్ రెడ్డి .చలమారెడ్డి .మాజీ.వర్డ్ మెంబర్ బాలరాజు . నవీన్ గౌడ్ కురుమూర్తి ఇంద్ర రాజు నరేష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో డిఎంఎఫ్టి నిధుల ద్వారా మంజూరైన సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీను, నాయకులు, కోట్ల రామకృష్ణ, లక్ష్మయ్య, ఖాదర్, హుస్సేన్, లక్ష్మారెడ్డి, సంతు యాదవ్, రాజేందర్, కాంట్రాక్టర్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది



**చారకొండ: మేజర్ న్యూస :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని డీసీసీ ప్రధాన కార్యదర్శి పాలది బాల్ రాజు అన్నారు. మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఆర్కంటి నారయ్య, జంగమ్మ ఇటివల ఆనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారయణరెడ్డి సహకారంతో ఆర్కంటి నారయ్యకు రూ.60 వేలు, జంగమ్మకు రూ.34 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం డీసీసీ ప్రధాన కార్యదర్శి బాల్ రాజు లబ్దిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి జంగయ్య, సంజీవ, గిరి యాదవ్, మహమ్మద్, వెంకటయ్య పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులతో సమావేశం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదారంలో రైతు వేదికలో గురువారం ఇరిగేషన్ అధికారులు భూములు కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించారు గ్రామ శివారు పెద్ద చెరువు ను రిజర్వాయర్ గా నిర్మాణం చేపట్టేందుకుభూములు కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించి భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కింద తొమ్మిది లక్షల నుండి సుమారు 11 లక్షల వరకు రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు రిజర్వాయర్ గా మార్చి బండ్ ను నిర్మించేందుకు చెరువు కట్ట వెనకాల భాగంలో భూములు కోల్పోతున్న రైతులకు అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ గఫార్ తాసిల్దార్ సుభాష్ నాయుడు డిప్యూటీ తాసిల్దార్ శివలింగం సీనియర్ అసిస్టెంట్ సురేష్ సర్వేయర్ మైనుద్దీన్ ఆర్ఐ యాదయ్య తదితరులున్నారు.

## మంత్రిపదవుల్లో మాదిగలకు స్థానం కల్పించాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** మంత్రి పదవుల్లో మాదిగలకు స్థానం కల్పించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాల కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించి,అసెంబ్లీలో యస్.సి.వర్గీకరణకు చట్టం చేసి సామాజిక న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రలో మాదిగ జనాభా అధికంగా ఉన్న చట్ట సభలలో మాత్రం అవకాశం కల్పించలేదని, ఇప్పటికైనా మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొర్ర సురేష్ మాదిగ జిల్లా యువత అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణ కుమార్, బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గోరిట దినేష్, నాయకులు వెంకట్రాములు అరుణ్ కుమార్, కృష్ణ కాంత్, గిరిజన నాయకులు గోవర్ధన్ నాయక్ పాల్గొన్నారు.

## వేసవిలో ఎండల తీవ్రత నుంచి రక్షించుకునేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలీ : ఎస్.పీ. డీ. జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** వేసవిలో ఎండల తీవ్రత నుంచి రక్షించుకునేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. మహబూబ్నగర్ జిల్లా ఎస్.పీ. డీ.జానకి సూచించారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ బాటిల్స్ క్యాప్ లు పంపిణీ చేశారు. ఎస్పీ డీ. జానకి మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో రోడ్లపై నిరంతరం సేవలు అందించే ట్రాఫిక్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యవసరం వారికి తగిన రక్షణ కల్పించేందుకు వాటర్ బాటిల్స్ క్యాప్ లు పంపిణీ చేస్తున్నాం. ఇది వారికి తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా డిహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. భవిష్యత్తులో కూడా పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సదుపాయాలను అందించేలా చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. విధులలో ఉన్న పోలీసుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజా సేవలో వారి నిబద్ధతను మరింత బలపరిచేలా ఉంటాయని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, బూత్పూర్ సిఐ రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ.గోపాల్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటకాలు ప్రజలను చైతన్యం చేస్తాయి : ఏస్ఐ గోవర్ధన్



**నాగర్ కర్నూలు, మేజర్ న్యూస్ :**సాహిత్యం,నాటకాలు సత్యం, ధర్మం, న్యాయం లను ప్రభోదిస్తాయని, ప్రజలను చైతన్యవంతులను చేస్తాయని నాగర్ కర్నూల్ పట్టణ ఎస్ఐ కే గోవర్ధన్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో కేసరి కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవ కార్యక్రమం కేసరి కళా వేదిక అధ్యక్షుడు వెంకటపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పురాణా ఇతిహాసాలు, నాటకాలు, కళలు సాహిత్యం తదితర అంశాలని మనుషులను సక్రమమైన మార్గంలో మంచి ఆలోచన భానాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. సాహిత్య సాంస్కృతిక, కళాకారులు, రంగస్థల నటులు ప్రజలు తమ విద్య ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమాజ అభివృద్ధికి ఆలోచనలకు ప్రతిరూపంగా ఉంటారని ఆయన కొనియాడారు. రంగస్థల నటులు గ్రామాలలో కూడా నాటకాలు విరివిగా ప్రదర్శించి ప్రదర్శించాలని,ఆందులో పెడతొవపడుతున్న యువతను మెల్కొనే విధంగా వుండాలని అన్నారు. కవులకు, కళాకారులకు నా పక్షాన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనీయర్ రంగస్థల కళాకారులు విష్ణుమూర్తి, కేశవాచారి, నాగేశ్వరరావు, సాయి బాబ గౌడ్ ,రామకృష్ణ, మల్లేశం, మల్లాజీ , పరందాముల తో పాటు పలువురు కళాకారుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, కవి ఎదిరేపల్లి కాశన్న సీనియర్ కళాకారులు విష్ణుమూర్తి, విజయ్, జీకే వెంకటేష్, బాస వెంకటేశ్వర్లు,, సౌభాగ్య లక్ష్మి ,జయమ్మ, సంస్థ కోశాధికారి ముచ్చర్ల దినకర్ తో పాటు వాలిబాల్ వారీయర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి ఇచ్చే రంజాన్ తోఫాను వ్యతిరేకించిన ఐఎన్టీయూసీ అధ్యక్షులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఇచ్చేరంజాన్ తోపను వ్యతిరేకిస్తున్నామనీ అచ్చంపేట ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బ తినే విధంగా అగ్ర నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాట్లాడుతున్న సందర్భాలు ఇష్టానుసారంగా ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు ఎత్తివేస్తున్నాం అసలు భారతీయ జనతా పార్టీ ముస్లింలకు ఏమి ఇయ్యదలుచుకున్నది మీ మనసులో మాట క్లారిటీగా ఎజెండా రూపంలో చెప్పాలని డిమాండ్ చేశారు. మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు, విద్యాపరంగా రిజర్వేషన్లు, ఇవ్వాలని తర్వాతనే రంజాన్ తోఫా ప్రకటించాలని ఇవన్నీ ఎత్తేస్తాం ఇవేవీ మీకువ్వం అని రంజాన్ తోఫా మాత్రం ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. మీరిచ్చే రంజాన్ తోఫా కు ఎవరు కూడా ఆశపడడం లేదు. దేశవ్యాప్తంగా మైనారిటీలు వ్యతిరేకిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించండి భారతీయ జనతా పార్టీ ఎజెండాలో హిందూ సిక్కు బౌద్ధ ముస్లిం భాయ్ భాయ్ గా అని మీ జెండాలో పెట్టి ప్రచారం చేయండి అందరం సమానులమే హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదంతోటి మీరు రండి మేము మీకు ఆహ్వానం పలుకుతామన్నారు ఇది లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,అందుకనే మీరిచ్చే రంజాన్ తో ఫోను వెనక్కి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ తో పాటు తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్, అచ్చంపేట మండల ఐ ఎన్ టి ఉపాధ్యక్షులు మౌలానా తదితరులు ఉన్నారు.

## మోటార్ వాహన చట్టం అనుసరించి వాహనాలు నడపాలి: వి రజని




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలో చందాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సదస్సులో జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి వి రజిని ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు మైనర్లకు నడపడానికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు మైనర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగిన ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయని తెలియజేశారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు మరియు కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా ఎంవిఎస్

### - డిగ్రీ విద్యార్థుల సహకార క్లబ్ ఏర్పాటు




**మహబూబ్ నగర్,మేజర్న్యూస్:** అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా సహకార సంఘాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు తొలిసారిగా ఎం.వి.ఎస్. కళాశాలలో విద్యార్థులచే సహకార క్లబ్ ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర సహకార కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఎం.విఎస్ డిగ్రీ కాలేజ్ నందు క్లబ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శంకరాచారి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సహకార సంఘాల ప్రాముఖ్యతగూర్చి వివరించారు. సహకార సంఘాలు వివిధ రకాల కుల వృత్తులను బలోపేతం చేస్తూ వారి స్వయం సమృద్ధి సాధించడం లో ముందు వరుసలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. బలహీనుల బడుగు వర్గాలను ఆదుకొనుటకు, దోపిడీ నుండి దీన జనులను కాపాడుటకు, అన్న దాతలకు వృత్తి కులాలకు సహాయపడ్డ వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన సహకార సంఘాల గూర్చి ఈ సందర్భంగా వివరించారు.. మహిళ పొదుపు సంఘాలను ముందుకు నడిపిన సహకార సంఘాల ప్రాముఖ్యత గూర్చి విద్యార్థుల కు తెలిపారు. సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ విద్యార్థులతో సహకార గీతాన్ని ఆలపించారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ,నర్సింహులు సహకార అధికారులు వీరభద్రయ, దివ్య,నాగరాజు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
28 మార్చి 2025

## అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సూర్యపల్లి మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నిక



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం రోజు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి జి వేంకటేశ్వరరావు తెలిపారు ఇట్టి ఎన్నికలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది సూర్యపల్లి మస్తాన్ ను బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎనుకున్నారు అలాగే ప్రధాన కార్యదర్శిగా కే వెంకటరమణ ఉపాధ్యక్షులుగా సుధాకర్, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మల్లేష్ లైబ్రేరియన్ గా ఎం కృష్ణ మహిళా ప్రతినిధిగా యస్ సరిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జి వేంకటేశ్వరరావు తెలిపారు అనంతరం కొత్తగా ఎన్నికైన వారు మాట్లాడుతూ భార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండంలలోని జూపల్లిలో నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో నర్సరీల్లో మొక్కలకు ప్రతి రోజు రెండు పూటల నీళ్లు పెట్టి వాటిని సంరక్షించాలని అన్నారు. నర్సరీల్లోని మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనిఆయన అన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని వన సేవకులకు సూచించారు. నర్సరీల వద్ద నేమ్ బోర్డులను తప్పకుండా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాటరింగ్లో భాగంగా రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలకు ప్రతి మంగళవారం నీళ్లుపెట్టాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి రోజు శానిటేషన్, పారిశుద్ధ పనులు, మురగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. జూపల్లి మేకల సంత వేలం పాట వాయిదా వేయడం జరిగిందని త్వరలోనే వేలం పాట తేదిని ప్రకటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీయూలోటీజీపీఈసెట్ ఆఫీస్ ప్రారంభం



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో అడ్మిషన్ల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతను తెలంగాణ ఉన్నత విద్య మండలి పాలమూరు యూనివర్సిటీకి అప్పగించిన విషయం తెలిసిందే.గురువారం పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో సెట్ నిర్వహణ ఆఫీసును ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్, ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. టి జి పీ ఈ సెట్ చైర్మన్ గా ఉపకులపతి ఆచార్య జీవన్ శ్రీనివాస్, కన్వీనర్ ప్రొఫెసర్ దిలీప్ కుమార్ లు నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,అన్ని వసతులు సమాకుర్చుతామని టీజీపీ ఈసెట్ నిర్వహణన పకడ్బంధిగా నిర్వహించాలని, యూనివర్సిటీకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ వెంకటేశ్వర్లు ,సూపరింటెండెంట్ రవీందర్ ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ,వీసీ పీ ఏ సూర్య పాల్గొన్నారు.

## ఎడ్ల బజార్ వేలం పాట వాయిదా

**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల సంత వేలం పాటలో పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తులు దరఖాస్తు చేసుకొని వేలంలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు సమక్షంలో నిర్వహించిన వేలంలో పురపాలక సంఘం నిర్ణయించిన ధర 89,68,666 కాగా వేలంలో పాల్గొన్న గుత్తేదారులు గండిట్ దేవేందర్, మేకల రంజిత్,నాగులపల్లి నర్సిములు,గండిట్ సురేష్ కుమార్ ,నాగులపల్లి వెంకట్ రాములు గత సంవత్సరం నిర్ణయించిన ధరకు వేలంలో పాల్గొనకూడదని అందరూ బహిరంగ వేలంను బహిష్కరించారు. అనంతరం తైబజార్ వేలం పాటను ప్రారంభించగా అదికూడా వేలం నిర్వహించకుండానే వాయిదా వేయడం జరిగింది.

# ప్రాజెక్టులో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటుకు స్థల పరిశీలన

## - మొసలిని జూరాల ప్రాజెక్టులో వదిలిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**అమరచింత, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు దగ్గర పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటుకు స్థల పరిశీలన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేశారు. గురువారం జూరాల ప్రాజెక్టు దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలంలో పోలీస్ ఔట్ పోస్టును పెట్టుటకు నిర్ణయం జరిగిందని రావుల గిరిధర్ తెలిపారు. జూరాల ప్రాజెక్టు అవతల వైపు ఉన్న ఇతర ప్రాంతాల నుంచి జూరాల ప్రాజెక్టుపై మీదుగా అక్రమంగా మద్యం రవాణా, ఇసుక మాఫియా ను నియంత్రించడానికి ఈ ప్రాంతంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయుటకు కృషి జరుగుచున్నదని తెలిపారు. పెద్దమందడి మండలంలో దొరికిన మొసలిని జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో విడిచిపెట్టుటకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించడంతో పట్టుబడిన మొసలిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టులో విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు. సిఐ. శివకుమార్, ఎస్సై బి. సురేష్, ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం : సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళారి గుత్త పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు లాభాలు కల్పిస్తూ, అసంఘటిత రంగ కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ముఖ్య కార్యకర్తలసమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో కార్మిక వర్గ సంక్షేమం దివాలా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న పటిష్టమైన కార్మిక చట్టాలను సవరణలు చేస్తూ కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. నాలుగు కోడ్ లు తీసుకొచ్చిన ఫలితంగా కార్మిక వర్గ ఉనికికే ప్రమాదం నెలకొందన్నారు.కార్మిక శాఖ కార్యాలయాలు దిష్టిబొమ్మలుగా మారిపోయారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయడం లేదన్నారు. కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి. సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోటకదిర నరసింహ,భాగ్య కృష్ణ యాదవ్, అమర జ్యోతి, శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాషా శంకర్ చెన్నయ్య,దేవానంద్,మొగులన్న, రంగన్న, యాదయ్య, అంజి పాల్గొన్నారు.

## ఎండాకాలంలో వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన



**మాగనూరు మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు, పొలాల్లో పనిచేస్తున్న కూలీలకు ఎండాకాలంలో వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం మాగనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏఎన్ఎం లకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు, ఎంపీడీవో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్రోజుపాషా. ఎంపీడీవో రహమతుద్దీన్ మాట్లాడుతూ. వేసవి కాలము ప్రారంభం లోనే ఎండలు ప్రతిరోజూ తీవ్రమవుతున్నాయి. ఉపాధి హామీ పనుల వద్ద పనిచేస్తుంది కూలీలు, పొలాల వద్ద పనిచేస్తున్న కూలీలు ఎండ తీవ్రతకు వడదెబ్బకు నిరసనముగా, కళ్ళు తిరిగి క్రింద పడిపోవుట, వాంతులు, విరోచనాలు అవుట, ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఆ యొక్క వ్యక్తిని చల్లటి ప్రదేశాలకు తీసుకువెళ్లి, ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లను నీటిలో కలిపి త్రాగించాలి, ఓవర్ ఎస్ పాకెట్ నీటిని తాగిన తర్వాత కూడా తగ్గకపోతే వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించాలని, సిబ్బందిని కోరారు. పని ప్రదేశాల్లో కూలీలకు నీటి వసతి, చల్లని చెట్ల క్రింద గాని, లేక టెంట్లు వేసి విశ్రాంతి తీసుకునే విధంగా చూడాలన్నారు. ఎండలు తీవ్రతం అవడం వల్ల ఉదయం 12 గంటల లోపు పనులు చేసి విశ్రాంతి తీసుకొని మరల సాయంత్రం మూడు నుంచి కానీ నాలుగు గంటల నుంచి కానీ పనులు చేసుకోవాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధా, అంగన్వాడి టీచర్లు శోభ ,తులసి, ఎంపీడీవో సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మేనేజర్ పై కలెక్టర్‌కు ఫిర్యాదు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటి మేనేజర్ మల్లికార్జున్ పన్నుల వసూలు పేరుతో వ్యాపారులను భయబ్రాంతులకు గురిచేస్తూ అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ తాజా మాజీ కౌన్సిలర్ భర్త సి.హన్మంతు రావు గురువారం ఫిర్యాదు చేశారు.అధికారులు పన్నుల వసూలు పేరుతో ప్రజలను వ్యాపారులను వేధించడం సరికాదనీ పేర్కొన్నారు.ఆస్తి పన్ను కడతావా లేదా అంటు తమ బట్టల దుకాణంలో మేనేజర్ మల్లికార్జున్ నానా హంగామా సృష్టించారని షాపులో మికు ఏమీ కావాలో బట్టలు తీసుకోండి అంటు మున్సిపల్ సిబ్బందిని పురమాయించాదని షాపు మాజీ కౌన్సిలర్ ది అని చెప్పినప్పటికీ కౌన్సిలర్ అయితే నాకేంటి ఏమి చేయాలో నాకు తెలుసు అంటూ వీరంగం చేస్తూ తన తమ్ముడి సెల్ ఫోన్ వేయి రూపాయలు లాక్కొని పోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వం వత్తిడితో మున్సిపల్ అధికారులు వ్యాపారులు,ప్రజలతో పన్ను లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనీ అన్నారు.పన్ను వసూలుకు బిజెపి వ్యతిరేకం కాదని అన్నారు.కానీ అధికారుల తీరే సరిగ్గా లేదని అన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్స్ చెల్లించ డం లేదని దుకాణాలను సీజ్ చేయడం సమంజసం కాదని మండిపడ్డారు.అధికారులు ప్రజలను,వ్యాపారులను వేదిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## బార్ అసోసియన్స్ అధ్యక్షులుగా దామోదర్ గౌడ్ ఎన్నిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సమదాయంలో జరిగిన బార్ అసోసియేషన్స్ ఎన్నికల్లో బార్ అసోసియన్స్ అధ్యక్షులుగా నాలుగోసారి దామోదర్ గౌడ్ ఎన్నిక అయ్యారు. మొత్తం 65 ఓట్లు పోల్ కాగా దామోదర్ గౌడ్ కి 54ఓట్లతో మెజారిటీతో అభ్యర్థి రఘువీర్ యాదవ్ మీద దామోదర్ గౌడ్ గెలవడం జరిగింది రఘువీర్ యాదవ్ గారికి 11 ఓట్లు పోలైనవి. దామోదర్ గౌడ్ వరుసగా ఇది 4వ సారి బార్ సోసియన్స్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం తోటి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలీజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రెసిడెంట్ గా దామోదర్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ గా నందు నామాజీ జనరల్ సెక్రెటరీగా చెన్నారెడ్డి జాయింట్ సెక్రెటరీగా అమీరుద్దీన్ స్పోర్ట్స్ సెక్రెటరీగా మజార్ అహ్మద్ లైబ్రరీ సెక్రెటరీగా సురేందర్ చారి ఎక్సాఫిషయో మెంబర్ గా వెంకట్ రాజ్ మొత్తం ఏడు మందితో నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోబడ్డారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కోసం నిరంతరం కృషి చేస్తామని మా మీద నమ్మకంతో గెలిపించిన మా బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు దుస్తువులు అందజేసిన :ఖాజామైనుదిన్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామం లో పేద ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని వనపర్తి జిల్లా మైనారిటీ కార్యదర్శి,దుప్పల్లి నూరే మజీద్ అధ్యక్షులు ఎండి ఖాజమైనద్దిన్ ఆకాంక్షించారు. మజీద్ దగ్గర ముస్లిం మహిళలకు స్వంత ఖర్చులతో తీసుకువచ్చిన చీరలను అందజేశారు. పండుగ పూట అందరూ సుఖ సంతోషాలతో ఉండి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ ని జరుపుకోవాలని గుర్తు చేశారు. పేద ముస్లిం మహిళలపై చొరవ చూపి రంజాన్ పండుగ సందర్భంగా పంపిణీ చేసినందుకు ఖాజా మైనద్దిన్ ని కొనియాడుతూ ముస్లిం సోదరులు అభినందించారు.కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి ఖాసిం, నజీర్, పాషా, చాంద్ పాషా, జహంగీర్, గౌస్, ఇమామ్, ఖాదర్, శర్ఫుద్దిన్, నవాజ్, ఖుర్బాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంప్లన్ నిధుల నుండి సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉజ్జెల్లి గ్రామ యుపిఎస్ పాఠశాల నుండి ఎస్సీ పెద్ద బాలప్ప ఇంటి వరకు ఎస్సీ సంప్లన్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, తయప్ప, పంచాయితీ సెక్రటరీ నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొనాచారి, సోమలింగం, కటికే వెంకటేష్, కటికే రాజు, అశోక్, లక్ష్మణ్, బీజేపీ అంజప్ప, జీప్ హన్మంతు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ మధు, నేరడగం సూతారి కృష్ణయ్య, బొప్పలి వెంకటేష్, కబంధ బస్వరాజు, ఎదేపల్లి ఆంజప్ప, ఆనంపల్లి తిమ్మప్ప పాల్గొన్నారు.

## సిరసనగండ్లలో దేవాలయంలో కొబ్బరికాయల వేలం రూ.11.10 లక్షలు



**చారకొండ:** సిరసనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవస్థానంలో వచ్చేసేలలో శ్రీరామనవమి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలకు సంబందించిన వేలం పాటను కొబ్బరిచిప్పలు, తలనీలాలు పూర్తి అవ్వడంతో కొబ్బరికాయలకు వేలం వాయిదా వేయడంతో గురువారం దేవాలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈఓ స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో కొబ్బరికాయలకు వేలంలో పాటదారులు డిపాజిట్ చేసి పాల్గొన్నారు. వేలంలో షాద్ నగర్ పట్టనానికి చెందిన నవిన్ కూమార్ రూ.11.10 లక్షలకు పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణదరి, మేనేజర్ నిరంజన్, ఆలయ అర్చకులు, పాటదారులు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 29న గోపాలపేట సంతవేళం పాట

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి బుధవారం జరిగే గోపాలపేట కూరగాయల మార్కెట్ సంత వేలం 29 న ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర వేలంపాట నిర్వహించబడునని గ్రామ కార్యదర్శి బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు వేలం పాటలో పాల్గొని వారు 5000 రూపాయలు నగదు రూపేనా చెక్కు రూపేనా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలుపరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్ -10, బ్రీత్ అనలైసర్స్ - 09, బొల్లార్డ్స్ -50, బాటమ్స్ -20 , రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. గతం లో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మద్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు. కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్, ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు

**-ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు అర్హులు**

**-ఐదు ఎకరాల లోపు ఉన్న వారికి 50 శాతం,ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ**

**-మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్**



**కృష్ణ మేజర్ న్యూస్ :** సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) 2024-25 లో భాగంగా సబ్సిడీపై అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు చెందిన మహిళా రైతులు అర్హులన్నారు. చిన్నా మరియు సన్న కారు రైతులు (5 ఎకరాల లోపు భూమి ఉన్న) వారికి 50 శాతం సబ్సిడీ , 5 ఎకరాల పై ఉన్న రైతులకు 40 శాతం సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, రోటవేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, కేజీ వీల్స్, ఎంబి ప్లావ్, పరికరాలు అందుబాటులో ఉన్నాయన్ని పేర్కొన్నారు. రోటవేటర్స్, కల్టివేటర్స్, ఎంబీ ప్లావ్ , కేజీ వీల్స్ పరికరాలు కావాల్సిన రైతులు ముఖ్యంగా మహిళ రైతు పేరుపైన ట్రాక్టర్ ఆర్సి తప్పనిసరిగా కల్గి ఉండాలని, భూమి మాత్రం తమ జీవిత భాగస్వామిలో ఎవరి పేరు పైన ఉన్న వర్తిస్తుందని సూచించారు. దీనికోసం రైతులు అప్లికేషన్ ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ కాఫీలను జతచేసి మండలంలోని రైతు వేదికలోని వ్యవసాయ అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయం చేస్తూ వ్యవసాయ యాంత్రికరణలో లబ్ధి పొందని మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కోరారు.

## చలివేంద్రంను ప్రారంభించిన మాజీ జెడ్పీచైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేట్ సమీపం బీరెల్లి రోడ్డు దగ్గర ఎస్ ఆర్ జి గజముఖ యూత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జెడ్పి మాజీచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజ కవర్గ ఇంచార్జీ సరిత తిరుపత య్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్. ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి యువత మంచి సేవ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకటేష్, కోటేష్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,టి ఎన్ఆర్ జగదీష్, జమ్మిచెడు ఆనంద్,పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు,మాచర్ల వెంకటస్వామి గౌడ్,చేపల చిన్న,దడవాయి నర్సింహులు, పెదొడ్డి రామకృష్ణ, క్రాంతి, ఈశ్వర్,నీలిపల్లి వెంకటన్న, చింతలకుంట గోవర్ధన్,శేఖర్, తదితరులు ఉన్నారు.

## మారుమూల గ్రామీణ ప్రజలకు చేరువగా పోస్టల్ సేవలు

**- వనపర్తి డివిజన్ పోస్ట్ ఆఫీస్ సూపర్డెంట్ భూమన్న**

**- రాయవరం గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభోత్సవం**





**లింగాల, మేజర్ న్యూస్:** మారుమూల ప్రాంతాల ప్రజలలకు పోస్టల్ సేవలు మరింత చేరువ చేయాలని లక్ష్యంతో తపాలా శాఖ పనిచేస్తూ ఆన్లైన్లో సైతం తపాల సేవలు అందిస్తున్నదని వనపర్తి డివిజన్ పోస్ట్ ఆఫీస్ సూపర్డెంట్ భూమన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయవరం గ్రామంలో నూతన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని మారుమూల ప్రాంతాల్లో తపాల శాఖ ప్రజలకు సేవలు అందిస్తున్నదని అన్నారు. తపాల శాఖలో ప్రజలకు సౌకర్యవంతంగా వారి అవసరాలకు ఆర్థికంగా ఎంతో చేయూతనిచ్చే విధంగా చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకొని లాభాలు పొందవచ్చునని తెలిపారు. పోస్టల్ ఖాతాలు ఆన్ లైన్ లో కూడా ఓపెన్ చేసిన అవకాశం ఉందన్నారు. తపాలా శాఖ అమలుపరచు అమలుపరుచుతున్న వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమాలను తెలిపారు. పోస్టల్ సేవలను విస్తృత పరుచుతూ గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సృజన్ కుమార్ ఐ పి నాగర్కర్నూల్ సబ్ డివిజన్, రవికుమార్ ఐపి నాగర్ కర్నూల్ సబ్ డివిజన్, రవికుమార్ ఏఎస్పి జడ్చర్ల సబ్ డివిజన్, రవికుమార్ ఐపి షాద్నగర్ సబ్ డివిజన్, యశస్వి ప్రసాద్ ఐపిపిబి మేనేజర్ నాగర్ కర్నూల్, బీపీఎం బాలాజీ, గ్రామ కార్యదర్శి బాలస్వామి గ్రామ పెద్దలు తిరుపతిరెడ్డి, మల్లయ్య, ఉల్లంగొండ్ల రాజు, మల్లికార్జున్, కేతావత్ శివనందన్, శివశంకర్, బాలరాజు, బుచ్చయ్య, నర్సింహా, శ్రీనివాసులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ క్వింటాలకు గరిష్ఠ ధర 6409



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వేరుశనగ క్వింటాలుకు గరిష్ట ధర 6409, మధ్యంతర ధర 5899, కనిష్ట ధర 4309 ధర పలికిందని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. 60 మంది రైతులు 330 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డ్‌లో విక్రయిం చడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, దళారుల చేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన కోరారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ యార్డును ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, రైతులకు మధ్యాహ్న భోజనంతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించినట్లు సెక్రటరీ పేర్కొన్నారు.

## మాజీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వివిధ గ్రామాల మాజీ సర్పంచులను గురువారం నాడు వనపర్తి రూరల్ ఎస్సై ముందస్తు అరెస్ట్ చేసినట్లు పెద్దగూడెం మాజీ సర్పంచ్ నాగపురి కొండయ్య తెలిపారు. పెండింగ్ బిల్లుల సాధనలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్నటువంటి మమ్మల్ని ఎక్కడికక్కడ అరెస్టు చేసి మాజీ సర్పంచుల గొంతు నొక్కడం జరిగిందని ఆయన అన్నారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు కడుకుంట్ల హరిత బాలకృష్ణ , మెంటపల్లి రామకృష్ణ , నాచహల్లి భాగ్యలక్ష్మి మనోహర్ ని, అరెస్టు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## నేడు న్యాయ వాదుల సంఘం ఎన్నికలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నేడు జరగనున్నాయి. ఎన్నికల అధికారిగా పీ.కొండయ్య వ్యవహరించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ అనంతరం కౌంటింగ్ చేపట్టనున్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి బాధ్యతలు స్వీకరించనున్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పూసలపాడు గ్రామంలో సీసీ రోడ్డు వేయడానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ ఈ సందర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్లను వేయడం ద్వారా పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలోని వాడ వాడను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.మరికల్ మండలానికి మొదటి సంవత్సర కాలంలో కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందని,అలాగే ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేయాలని కోరారు.దీంట్లో భాగంగా ఈరోజు 12 లక్షల రూపాయలతో పూసలపాడు గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఆర్ ఐ సుధాకర్ రెడ్డి.మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న. పూసలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హర్షవర్ధన్ రెడ్డి మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారెడ్డి కృష్ణారెడ్డి రామాచారి జనార్దన్ రెడ్డి మరియు మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ సత్యన్నా రామకృష్ణారెడ్డి జంగిడి రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నమోదు : ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అనిల్ గౌడ్ అనే వ్యక్తి పై పోక్సో కేసు నమోదు అయినట్టు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

### - మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ డిమాండ్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెపూవు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాదులోని విద్యా కమిషన్ చైర్ చైర్మన్ కార్యాలయంలో ఆకునూరి మురళి కి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు యాంకి రమేష్ మాదిగ పాఠశాలల పేర్లతో సహ ఫిర్యాదు చేయడం జరిగింది. పాలమూరు జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ ప్లేగ్రౌండ్ ల్యాబ్స్ తదితర మౌలిక సదుపాయాలు లేకుండా పాఠశాలలు నడుపుతున్నారు. అట్టి వారిని గుర్తించి వారి యొక్క పాఠశాల గుర్తింపును రద్దుచేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయగలరని చైర్మన్ కి విన్నవించడం జరిగిందని తెలిపారు . వలసల జిల్లా,నిరుపేదల జిల్లా పాలమూరు జిల్లా ఈ జిల్లాలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు చెందిన యాజమాన్యం తక్షశిల పాఠశాల పేరుతో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ను ఒకే పర్మిషన్ తో రెండు బ్రాంచ్ లు మహబూబ్నగర్ నడిబొడ్డు నడుపుతున్న సంబంధిత అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు . ఆ తక్షశిల పాఠశాలలో ప్లేగ్రౌండ్ గానీ ఫైర్ సేఫ్టీ గాని,వెంటిలేషన్ గాని,లాబ్స్ గాని,ఇతర మౌలిక సదుపాయాలు ఏవి లేకుండా లక్షల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసి పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారు. అయినా కఈ యొక్క అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు. అధికారులు వారిపై ఎలాంటి చర్య తీసుకోనందున విద్యా కమిషన్ చైర్మన్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా విద్య కమిషన్ చైర్మన్ , జిల్లా కలెక్టర్ ,సంబంధిత డీఈవో అధికారులు నిబంధన విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని అనుమతులు ఉన్న పాఠశాలలకే పరిమిషన్లు ఇచ్చి,నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25% ప్రతి ఒక్క కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించాలి. ఒకవేళ ఈ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పాఠశాల పై చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిడ్జిల్ దేవాలయ చైర్మన్ ఎడ్ల శంకర్ ముదిరాజ్

### - ముఖ్య అతిథిగా తహశీల్దార్ పులి రాజు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం గురువారం సాయంత్రం మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిడ్జిల్ దేవాలయాల ఛైర్మన్ ఎడ్ల శంకర్ ముదిరాజ్ మిడ్జిల్ గ్రామంలోని ముస్లిం సోదరులకు జామ మజీద్ దే హుసేని లో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు. మజీద్ లో సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరులందరికీ భోజనాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా పాల్గొన్న తహశీల్దార్ పులి రాజు మాట్లాడుతూ రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరూ శాంతి ,సౌభాగ్యాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తంగేళ్ల అల్వాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసిలు గౌస్,సంపత్ కుమార్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాల్ రెడ్డి, చంద్రమౌళి ,ఆదమ్ ,నరేందర్ రెడ్డి ,గోదా కృష్ణ ,పసుల శివ ,కోట్ల పర్వతాలు ,కోట్ల ఆంజనేయులు ,జహీర్ ,అశోక్, మజీద్ కమిటీ సదర్ ఎండి జహాంగీర్ ,ఇమామ్ సబ్ ఇర్ఫాన్ ,మౌజం మహబూబ్ ,హకీం పాషా ,మాజర్ పాషా ,సిరాజుద్దీన్ ,మహబూబ్ ,జహాంగీర్ ,సిద్దిక ,రహీమ్ ,మతీన్ ,అలీ ,రహీమ్ ,వసీం ,నజీర్ ,సమీర్ మిడ్జిల్ పలువురు పార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు దావత్ ఎ ఇఫ్తార్ విందు ఇచ్చిన మెకానిక్ శ్రీను





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని మైనార్టీ సోదరులకు 22 వ వార్డు లోని ఈద్గా మస్ జీద్ లో దావత్ ఎ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మెకానిక్ శ్రీను మస్ జీద్ లో మైనార్టీ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేసి అక్కడ ఉన్న వారి అందరిని కలిసి వారితో మాట్లాడుతు అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈ పవిత్ర రంజాన్ మాసం మీకు ప్రత్యేకమైనదని దైవ ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆశిస్తూ మీరందరూ బాగుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం మెకానిక్ శ్రీను మైనారిటీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఈద్గా మజీద్ ఇమామ్, వాజిద్ అలీ ఖాన్, మహమ్మద్,హరీఫ్, సమీర్, కాలీద్, జాహిర్,మహేష్, నిరంజన్, సత్తార్, రఫిక్, మతిన్, షాకీల్ షఫీ, లతీఫ్,జోహెబ్ మరియు 22 వ వార్డు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** కుత్నెపల్లి గ్రామపంచాయతీలోపులిబసమ్మ(70) అనారోగ్యం తో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి .అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి గురువారం తెలిపారు. కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తర్నికంటి మల్లేష్, తలకొండపల్లి మండలంలోని వీరన్న పల్లి గ్రామానికి చెందిన దుబ్బ దేవేందర్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడ్డారు. ఇరువురుని కోర్టులో ప్రవేశపెట్టగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కావ్య ఒక్కొక్కరికి ఐదు రోజులు జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం బుధవారం సాయంత్రం చోక్కంపేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మండలంలోని ముస్లిం సోదరులకు చోక్కంపేట్ గ్రామంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు.మజీద్ లో సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి,ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరు లందరికీ భోజనాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరు శాంతి సౌభాగ్యాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ పట్ల ప్రభాకర్,మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు,మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,ఉమ్మడి బాలానగర్ వైస్ ఎంపీపీ వెంకటచారి,గోపాల్ రెడ్డి.చెన్నా రెడ్డి,వారితో పాటు ఉమ్మడి బాలానగర్ ,రాజాపూర్ పలువురు పార్టీ నాయకులు,యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## మృతి చెందిన బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

### గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు .బీరం బుచ్చిరెడ్డి





**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామంలో సాకలి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో అతని మృతదేహానికి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు .బీరం బుచ్చిరెడ్డి .నివాళులర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి.రూ. 5000 /- ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్క గోవర్ధన్ రెడ్డి బీరం శ్రీనివాసరెడ్డి ఇటిక్యాల నిరంజన్ రెడ్డి ఉల్పాల రాజారెడ్డి ఎండి రహీం పందెం తిరుపతిరెడ్డి కొట్ల వెంకటరెడ్డి మరియు ఇతర గ్రామ నాయకులు రాజు గౌడ్ పుల్పాల కరుణాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి సానుభూతి తెలిపారు.

## ఘనంగా యువత అధ్యక్షులు నీలకంఠ జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు గున్నాల నీలకంఠ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నీలకంఠకు పలువురు నాయకులు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు, నీలకంఠ చేత కేక్ కటింగ్ చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హారలింగం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివకుమార్,వెంకటేష్ యాదవ్,పురుషోత్తం రెడ్డి,నాయకులు ఎండి మహేక్, తిరుపతయ్య, కొల్లి నరసింహులు,సిర్ప సత్యం,పోమాల నరేష్,దేవని ఆనంద్,ఎరుకలి రాము ,రాజశేఖర్ ,మచ్చేందర్, ఆశన్న, తిమ్మాయపల్లి శ్రీకాంత్,సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ పరిశోధక విద్యార్థికి జాతీయ ఉపకార వేతనం మంజూరు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో సూక్ష్మ జీవశాస్త్ర విభాగంలో డాక్టర్ శాంతి ప్రియ అజ్మీర పర్యవేక్షణలో పీహెచ్డీ చేస్తున్న పరిశోదక విద్యార్థి ముదావత్ రవి జాతీయ ఉపకార వేతనం కి ఎన్నికయ్యాడని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. యు జి సి మరియు భారత ప్రభుత్వం (మినిస్ట్రీ అఫ్ ట్రైబల్ అఫైర్స్ ) ప్రతి సంవత్సరం మెరిట్ ఉన్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి జాతీయ ఉపకార వేతనం అందిస్తుంది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ,ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,పర్యవేక్షకులు డాక్టర్ శాంతి ప్రియ అజ్మీర ,ముదావత్ రవిని అభినందించి, రీసెర్చ్ లో మరింత ముందుకు కొనసాగాలని అన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్ లు




**రేవల్లి మేజర్ న్యూస్ :** సర్పంచుల కు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ తో 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో,మండల పరిధిలో ని పలు గ్రామాల మాజీ సర్పంచులను వెళ్లకుండా గురువారం పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్ట్ తో సమీప ఠాణాలకు తరలించారు.మాజీ సర్పంచులు మాట్లాడుతూ తామ గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బులు అడగడానికి 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి బయలుదేరితే తమను పోలీసులు అరెస్టులు చేశారన్నారు. బిల్లులు ఇవ్వని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని మాజీ సర్పంచులు నారాయణ,సునీల్ కుమారులు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు.



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ఎస్పీ కార్యాలయం వెనక హామాలి కాలనీకి చెందిన పరమాల నర్సు కుమార్తె వైష్ణవి హరిత హెూటల్ లో జరిగిన సారీ ఫంక్షన్ లో మాజీ కౌన్సిలర్స్ తుమ్మల వెంకటమ్మ, తుమ్మల నరసింహులు యాదవ్ దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన నిడ్జింత యువకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడిజింత గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఇండియన్ ఆర్మీకి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నికైన యువకులు మాట్లాడుతూ దేశసేవకోసం ఎంతకైన తెగించి పోరాడి భరతమాత కు మా జీవితాలు అంకితం చేస్తామన్నారు దేశ సేవ చేసే అదృష్టం రావడం నిజంగా ఊహించలేమన్నారు అనంతరం గ్రామస్తులు యువకులు ఆర్మీకి ఎన్నికైన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

## ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ శివేంద్ర ప్రతాప్

### - సువర్ణ అవకాశం కేవలం మార్చి 31 వరకు మాత్రమే

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** వన్ టైం సెటిల్మెంట్(ఓటిఎస్) స్కీమ్ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్ను బకాయిలపై విధించిన వడ్డీ పై 90 శాతం రాయితీ పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శివేంద్ర ప్రతాప్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం నకు చెందిన ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని చెల్లిస్తే, ఆస్తి పన్నుపై 90% పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90% వడ్డీ/పెనాల్టీలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇదివరకే పన్నులు చెల్లించిన వారికి భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని, ఈ సువర్ణావకాశం మార్చి 31 వరకు మాత్రమే వర్తిస్తుందని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు

### ఎన్‌హెచ్ డీఈ రమేష్, ఎస్ఐ శంషోద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకొంటామని ఎన్ హెచ్ డీఈ రమేష్ అన్నారు. గురువారం మండలం లోని చారకొండ, మర్రిపల్లి, సారంబండతండాల వద్ద ఉన్న మూల మలుపులను ఎస్ఐ శంషోద్దీన్ తో కలిసి ఎన్ హెచ్ డీఈ రమేష్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ సారంబండతండా సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న మూల మలుపుల వద్ద రెడ్లైట్ సిగ్నలు. బోర్డు సూచికలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా చారకొండ మండల కేంద్రంలో హైస్కూల్ సమీపంలో, చెర్కుపల్లి చౌరస్తా వద్ద, మర్రిపల్లిలో జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట ఎన్ హెచ్ ఏఈ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంగోత్ నరేష్ నాయక్ ఉన్నారు.

## కొల్లూరు గ్రామ సంత వేలం లక్ష రూపాయలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురువారం కొల్లూరు గ్రామ పంచాయతీలో గ్రామ సభ పంచాయతి కార్యదర్శి నర్సింలు అధ్యక్షతన జరిగింది.గ్రామములో ప్రతి శుక్రవారం నడిచే సంత వేలం పాటలో లక్ష మూడు వందలకు గ్రామానికి చెందిన అగ్గనూరు కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్,ఎంపీఓ భద్రూ నాయక్, గ్రామపెద్దలు చందర్ నాయక్, రాజు, వడ్ల నరసింహచారి, వాసుయాదవ్, మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, లంబ వెంకటయ్య ,కంకంటి కృష్ణయ్య, గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

## నాగులకుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు : జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీ పట్టణ శివారులో ఉన్న నాగులకుంటలో ఉన్న 13 ఎకరాల 8 గుంటల శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చిన్న నీటీ పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. గురువారం అమరచింత పట్టణ శివారులో ఉన్న నాగులకుంటను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రావుల గిరిధర్ మాట్లాడుతూ నాగులకుంటలోని భూమిని కబ్జా చేసిన వారిపై తక్షణమే కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. కబ్జాదారులు అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు చేశారని ఫిర్యాదులు రావడంతో నాగులకుంటను పరిశీలించడం జరిగిందని రావుల గిరిధర్ తెలిపారు. నాగులకుంట శిఖం భూమిలో కబ్జాదారులను తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. రాబోవు వర్షాకాలంలో నాగులకుంటలో వరద నీటిని నిల్వ ఉంచి ఆయకట్టుదారులకు సాగునీటిని విడుదల చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ. టి. శివకుమార్, ఎస్సై బి. సురేష్, చిన్న నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయులు, వర్క్ ఇన్స్పెక్టర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




**కోస్గి, మేజర్ న్యూస్:** ఉచిత రిటైలర్ సేల్స్ అసోసియేట్స్ శిక్షణను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సెంబ్ కార్ప్ కంపెనీ ప్రతినిధి ప్రగ్నేష్ తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణంలోని వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ లోని పీపుల్ ట్రీ ఫౌండేషన్ లో యువతీ, యువకులకు నెల రోజుల పాటు ఉచిత రిలేటివ్స్ మార్కెటింగ్ శిక్షణ ను బుధవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. స్కిల్ ఇండియా కార్పొరేషన్ ఆధ్వర్యంలో 100 మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. యువతీ, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సెంబ్ కార్ప్ కంపెనీ ఇంచార్జ్ వీరబాబు, మహబూబ్ నగర్ ఏఈ షరీఫ్, పీపుల్ ట్రీ ఫౌండేషన్ రెహమాన్, జమీల్, ఫయాజ్ ఉన్నారు.

## విద్యార్థులకు త్రాగునీటికి కటకట



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులకు గురై త్రాగునీటికి కటకట ఏర్పడింది. గత మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా పంపిణీ చేసే మంచినీరు సరఫరా కావడం లేదని గురువారం విలేకరులతో విద్యార్థులు వాపోయారు. పాఠశాల ఆవరణలో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంకు నీటి సరఫరా బందు కావడంతో విద్యార్థులకు త్రాగునీటికి విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు విద్యార్థులకు మంచినీటి సౌకర్యంను అందించుటగాను వాటర్ ట్యాంకుతో మంచినీటిని విద్యార్థులకు అందించుటకు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వేళ భోజనాల అనంతరం విద్యార్థులు ఆ వాటర్ ట్యాంక్ దగ్గరికి వెళ్లి మంచినీటిని త్రాగుచున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు విద్యార్థులకు మంచినీటి సౌకర్యాలు కల్పించుటకు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

## వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది

### - మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పెద్దగూడెం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. ఆయన వ్యవసా య డిగ్రీ కళాశాల విద్యార్థినిలతో ముచ్చటించి పేరుపేరునా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించిఅన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు. శరణ్య అనే విద్యార్థి మాట్లా డుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యే క ధన్యవాదాలు అని తెలిపింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస. రమేష్ గౌడ్, విజయ్ కుమార్, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల.రాము, బాగ్యరాజ్, శివ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** మధ్యాహ్నం భోజనాన్ని గురువారం ఎంఈఓ సురేష్ పరిశీలించారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో గురువారం ఎంఈఓ సురేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు తినే భోజనం వండే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు భోజనం చేయడానికి సమయం చాలా పడుతుందని విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ఒకే కౌంటర్ కాకుండా రెండు కౌంటర్లు ఏర్పాటు చేస్తే విద్యార్థులు భోజనం చేయడానికి ఆలస్యం కాదని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు చేతులు కడిగే సింకులను మరుగుదొడ్లను పరిశీలించారు. సింకులను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శు భ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉపాధ్యాయులు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు.

## నేడు ఉగాది కవిసమ్మేళనం

పాలమూరు మేజర్ న్యూస్: లుంబిని హైస్కూల్, మా ఆకృతి హైస్కూల్ మరియు పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు ఉగాది కవిసమ్మేళనం మరియు పొర్ల లింగప్ప రచించిన "పరమాత్మ దర్శనం" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డా.భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నాడు మహబూబ్ నగర్ పట్టణంలోని లుంబిని పాఠశాలలో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే కవిసమ్మేళనానికి ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా మహబూబ్ నగర్ శాసనసభ సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి విచ్చేస్తారన్నారు. పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ కె.లక్ష్మణ్ గౌడ్ సభాధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, ఆత్మీయ అతిథిగా అకాడమిక్ కోఆర్డినేటర్ జి.రఘు లు విచ్చేస్తారన్నారు. పుస్తక సమీక్షకులుగా ప్రసిద్ధ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గిన్నిస్ రికార్డు హోల్డర్ డా.వంగీపురం శ్రీనాథాచారి చేస్తారన్నారు. ఈ కవిసమ్మేళనంలో పాల్గొన్న ప్రతి ఒక్క కవికి మెమెంటోతో సన్మానం చేయనున్న ట్లు ఆయన తెలిపారు.కావున ఈ కవిసమ్మేళనానికి కవులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## అమరచింతలో కొవ్వొత్తుల ర్యాలీ



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల దారుణ హత్యకు నిరసనగా గురువారం రాత్రి అమరచింతలో క్రైస్తవులు కొవ్వతులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంబీ కార్మెల్ చర్చ్ నుంచి పురవీధుల గుండా కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగింది. పాత బస్టాండ్ సెంటర్ లో జరిగిన నిరసనలో క్రైస్తవ సంఘ నాయకులు, పాస్టర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో ప్రవీణ్ పగడాల హత్య దారుణమని వారు విమర్శించారు. దేశంలో కొంతమంది మతోన్మాదులు తమ పబ్బం గడుపుకోవడానికి ఇలాంటి హత్యలు ప్రేరేపిస్తున్నారని వారు విమర్శించారు. ప్రవీణ్ పగడాల హత్యపై ప్రభుత్వం తక్షణమే విచారణ కమిటీ వేసి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీ కార్మెల్ చర్చ్ పాస్టర్ హ్యాపీ పాల్, ఎస్పి రత్నం, శీను, దీన్ కుమార్, అరుణ్ కుమార్, ప్రకాష్, సత్యానందం, శ్యాంసుందర్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757